ఎంవీ పాలెం పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

పీహెచ్‌సీలోని రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 20: మండలంలోని ఎం వెంకటయపాలెం గ్రామంలో గల పీహెచ్‌సీని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి గురువారం సందర్శించారు. తొలుత వైద్యాశాలలో రోగులకు అందుతున్న సేవల గురించి పీహెచ్‌సీ వైద్యులు బాలకృష్ణ, కనకదుర్గను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించాలన్నారు. పీహెచ్‌సీలోని రికార్డులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఎన్ చంద్రకళ, ఎల్‌టీ అజార్, సంతోశ్, ఫార్మసిస్టు వెంకటనారాయణ పాల్గొన్నారు.

'యుద్ధ భేరి' పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న శశిధర్, ఉద్యోగులు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 20: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును వ్యతిరేకిస్తూ మార్చి 2న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ కేంద్రంగా 'యుద్ధ భేరి' మోగించనున్నట్లు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్(సీపీఎస్ఈయూ) జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ ప్రకటించారు. యుద్ధ భేరి సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తామన్న హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మలిదశ పెన్షన్ పోరాటానికి 'యుద్ధ భేరి' ఆరంభం మాత్రమేనని అన్నారు. దీనిని రానున్న రోజుల్లో తీవ్రతరం చేస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శి రాగి సురేష్, జిల్లా నాయకులు గుగులోత్ మోహన్, కమటం నాగేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న సంఘ నాయకులు

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 20: విశ్రాంత ఉద్యోగు ల సమస్యలు పరిష్కరించాలని, లేనట్లయితే ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కల్యాణం కృష్ణయ్య హెచ్చరించారు. గురువారం స్థానిక సంఘ భవనంలో పెన్షనర్స్‌డే వేడుకల్లో యూనిట్ అధ్యక్షుడు కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. ముఖ్యంగా వృద్ధాప్య దశలో వచ్చే వ్యాధుల చికిత్సకు ఉపయోగపడే ఆరోగ్య పథకాన్ని అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర కార్యదర్శి శరత్‌బాబు మాట్లాడుతూ పెన్షన్ భారం నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పించుకునే ధోరణితో సీపీఎస్, యూపీఎస్ వంటి పథకాలను అమలు పరిచే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. అనంతరం గత సంవత్సరం ఉద్యోగ విరమణ చేసిన 27 మంది వివిధ శాఖల విశ్రాంత ఉద్యోగులను సత్కరించారు. సమావేశంలో హెల్త్‌కార్డులు మంజూరు చేసి ఈహెచ్‌ఎస్ పథకం అమలు చేయాలని, ఓల్డ్‌పెన్షన్ విధానం అమలు పరచాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు చెంచిరెడ్డి, రఘుపతిరెడ్డి, భద్రుద్దీన్, ప్రకాశరావు, అద్దంకి వెంకటరత్నం, రామిశెట్టి సుబ్బారావు, బూరుగు దాసు, సీతయ్య, సాంబశివరెడ్డి, మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

కౌలురైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న రైతుసంఘం నాయకులు

మధిర, ఫిబ్రవరి 20: ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు నెరుసుల ఎల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన ఎల్లయ్య కుటుంబాన్ని జిల్లా రైతుసంఘం నాయకులు గురువారం పరామర్శించారు. వారు మాట్లాడుతూ రైతులకు సాగునీటిని సక్రమంగా విడుదల చేయడం లేదని ఆరోపించారు. పంటలకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, చింతకాని మండల కార్యదర్శి రాచబంటి రాము, జిల్లా కమిటీ సభ్యులు వత్సవాయి జానకీరాములు, నన్నక కృష్ణమూర్తి, లచ్చన్నగూడెం శాఖ కార్యదర్శి కోటేశ్వరరావు, మేకపోతుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

I, PARIMALLA YUGANDHAR S/O. SUDERSHANAM (OLD NAME), R/O. 15-6-15, COOLI LINE, KOTHAGUDEM TOWN & MANDAL, BHADRADRI KOTHAGUDEM DISTRICT, 507101, I HAVE CHANGED MY FATHER NAME AS PARIMALLA YUGANDHAR S/O. PARIMALLA SUDHARSHAN RAO (NEW NAME) FOR ALL PURPOSE.
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మతోన్మాద రాజకీయలను తిప్పికొట్టాలి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 20: మతోన్మాద, అవకాశవాద రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం తిరుమలాయపాలెంలో జరిగిన పార్టీ మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసే పార్టీలనే ఆదరించాలన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, బింగి రమేష్, తుళ్లూరి నాగేశ్వరావు, పద్మనాభుల సుధాకర్, దాసరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎన్ని ఆటంకాలొచ్చినా.. చదవాలి.. ఎదగాలి.. చేయందించాలి

విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కు ఇస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 20: ''చదువుకునే దశలో విద్యార్థులకు రకరకాల ఆటంకాలు ఎదురవుతుంటాయి. పుట్టుక, కులం, మతం, ప్రాంతం, పరిస్థితులు.. ఇవన్నీ మన చేతుల్లో ఉండవు. అందుకే, అందుబాటులో ఉన్న విద్యను సక్రమంగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ఉన్నత స్థాయికి ఎదగాలి. మీవంటి విద్యార్థులకు చేయందించాలి.. మార్గదర్శకులుగా మారాలి'' అని, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు. నగరంలోని శాంతినగర్ ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా శిక్షణ, పుస్తకాల కోసం రూ.3.80 లక్షల చెక్కును మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థ గురువారం కలెక్టర్ ద్వారా అందజేసింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. చదువుతో సమాజంలో గౌరవం లభిస్తుందని, ముఖ్యంగా ఆడపిల్లలకు అస్తిత్వం అందిస్తుందని అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.రవిబాబు, ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు పవన్, భరత్‌కుమార్, రాణి, శ్రీనివాస్, కిరణ్, మలబార్ సంస్థ జిల్లా ప్రతినిధులు విష్ణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు నష్టపరిహారం చెల్లించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సంఘం నాయకులు

బోనకల్లు, ఫిబ్రవరి 20: ఇందిరమ్మ మిల్క్ డైరీ కోసం గిరిజనుల వద్ద తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని గిరిజన సంఘం నాయకులు బానోత్ కొండ, భూక్యా పిచ్చేశ్వరనాయక్, గుగులోత్ పంతునాయక్ డిమాండ్ చేశారు. గురువారం బోనకల్లులో గిరిజనులకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి బంజారా భవనాన్ని ఏర్పాటు చేయాలని, సంతు సేవాలాల్ మహరాజ్ గుడికి స్థలం కేటాయించాలని కోరుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా బోనకల్లు, రావినూతల గ్రామాల్లో గిరిజనులు ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇందిరమ్మ పాల డైరీ పేరుతో అధికారులు భూమి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. 13 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు మా భూములను స్వాధీనం చేసుకున్న ప్రదేశంలో పాల డైరీను ఏర్పాటు చేయలేదన్నారు. భూమిని స్వాధీనం చేసుకునేటప్పుడు అక్కడ భూమికి తగ్గ ప్రతిఫలం కేటాయించి పాలడైరీ పరిశ్రమలో భూమి కోల్పోయిన వారి ఇళ్లలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు అక్కడ పాలడైరీ పరిశ్రమ ఏర్పాటు చేయలేకపోగా మాకు నష్టపరిహారం కింద డబ్బులు కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం మాకు భూమి కింద భూమి, పాల డైరీ పరిశ్రమలో ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మాజీ సర్పంచ్ భూక్యా జాలు, గుగులోత్ నాగేశ్వరావు, మాజీ వైస్ఎంపీపీ గుగులోత్ రమేష్, బానోత్ శ్రీను, గుగులోత్ నరేశ్, బానోత్ శివ, కావూరి హుస్సేన్, లావూరి వెంకటేశ్వర్లు, గుగులోత్ శ్రీను, బాదావత్ హుస్సేన్, బానోత్ మురళీ, భూక్యా సైదా, బాధావత్ గంగు, గుగులోతు స్వామి, ధరావత్ వెంకటేశ్వర్లు, జర్పుల శివకృష్ణ, నునావత్ శ్రీను, తేజావత్ సక్రు, భూక్యా రమేష్ పాల్గొన్నారు.

సినీనటుడు కృష్ణభగవాన్ వాహనం తనిఖీ చేసిన పోలీసులు

కృష్ణభగవాన్‌తో వీఎం.బంజర పోలీసులు

పెనుబల్లి, ఫిబ్రవరి 20: స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా సినీనటుడు కృష్ణభగవాన్ వాహనంపై ఉన్న చలానాలను పోలీసులు గురువారం పరిశీలించారు. వీఎం.బంజర పోలీస్‌స్టేషన్ ఎదుట పోలీసులు వాహనాల పెండింగ్ చలానాలు పరిశీలించి చలానాలు ఆన్‌లైన్‌లో కట్టిస్తుండగా హైదరాబాద్ నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న సినీనటుడు కృష్ణభగవాన్ కారును పరిశీలించారు. ఆన్‌లైన్‌లో కారు నెంబర్‌ను పరిశీలించగా ఎటువంటి పెండింగ్ చలానాలు లేవు.

పామాయిల్ సాగు చేయాలి

కూసుమంచి, ఫిబ్రవరి 20: రైతులు పామాయిల్ సాగు చేస్తే మంచి లాభాలు వస్తాయని, ప్రతీ రైతు వేసిన పంటల నమోదు చేయంచుకోవాలని వ్యవసాయశాఖ ఏడీఏ సరిత రైతులకు సూచించాలరు. గురువారం మండలంలోని జీళ్లచెరువులో రైతులతో మాట్లాడుతూ దేశవాళి పంటలకు బదులుగా పామాయిల్ వేసుకుంటే మంచి లాభాలు వస్తాయన్నారు. ఏఈవో రవీందర్, రైతులు పాల్గొన్నారు.

హాస్టల్ స్థలంలో కట్టడాలు చేసిన వారిపై ఫిర్యాదు

బోర్డు ఏర్పాటు చేయిస్తున్న బీసీ సంక్షేమ శాఖాధికారి

కారేపల్లి, ఫిబ్రవరి 20: స్థానిక బీసీ హాస్టల్ భవన నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కట్టడాలు చేసిన వారిపై బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి ఈదయ్య, తహసీల్దార్ గురువారం కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీసీ బాలుర హాస్టల్ 2023 జూలైలో జిల్లా కలెక్టర్ కారేపల్లిలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 38లో 17 గుంటలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హాస్టల్ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయి. ఇటీవల ఒక సామాజిక వర్గం వారు గద్దెలు నిర్మించారు. దీనిపై గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో హాస్టల్ స్థలాన్ని బీసీ సంక్షేమశాఖ అధికారి సందర్శించారు. హాస్టల్ భవన నిర్మాణంకు నిధులు మంజూరైనాయని, ప్రభుత్వం నుంచి వర్క్‌ఆర్డర్ వచ్చిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. దీనిపై సంబంధించిన పత్రాలను ఆయన విలేకరులకు చూపారు.

మాతృభాష మృతభాష కారాదు

వేమన పుస్తకాలతో విద్యార్థులు

సత్తుపల్లి, ఫిబ్రవరి 20: ఒక భాషను చదవడం, రాయడం, మాట్లాడటం మరిచిపోతే కాల క్రమేనా అతి మృతభాషగా మారుతుందని విశ్వశాంతి ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వశాంతి పాఠశాలలో రెండు రోజులుగా విద్యార్థులకు మాతృభాషపై వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు గురువారం బహుమతులుగా పుస్తకాలు అందజేశారు. వంద వేమన పద్యాలు చూడకుండా అప్పగించిన 25 మంది విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగాల్‌లో మాతృభాష అమలు కోసం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన బెంగాలి విద్యార్థుల త్యాగాలకు నివాళిగా ప్రతి ఏటా ఫిబ్రవరి 21న ప్రపంచ మాతృభాష దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, శైలజ, రమణమూర్తి, మణి, రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ వెంచర్‌లో ప్రభుత్వ డొంక గుర్తింపు

డొంకను గుర్తించి స్వాధీనం చేసుకుంటున్న రెవెన్యూ అధికారులు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 20: ప్రైవేట్ వెంచర్‌లో సుమారు 10 కుంటలు ప్రభుత్వానికి సంబంధించిన పాత డొంక ఆక్రమణకు గురైందని గుర్తించి తిరిగి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాలపాడు గ్రామ సమీపంలో ఉన్న సత్య, సంకల్ప వెంచర్‌లో ప్రభుత్వానికి చెందిన పాత డొంక ఉందని గుర్తించామని తహసీల్దార్ పీ రాంప్రసాద్ తెలిపారు. సర్వేనెంబర్ 51, 52 మధ్యలో పూర్వపు రెవెన్యూ నక్షాలో డొంక వెంచర్‌లో అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. గురువారం పాత డొంకను సర్వే జరిపి డొంకను పునరుద్దరించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా ఇవ్వాలి

మాట్లాడుతున్న హనుమంతరావు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 20: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ. 12వేలు మంజూరు చేయాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పిండిప్రోలులో జరిగిన సంఘం పాలేరు డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం దాటిన ఇంతవరకు ఈ పథకం అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. సమావేశంలో నాయకులు యాదగిరి, వెంకన్న, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

కనీస వసతులు లేని ఏకలవ్య పాఠశాలలు

కారేపల్లి, ఫిబ్రవరి 20: గిరిపుత్రులను అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకలవ్య మోడల్ స్కూల్‌లో కనీస వసతులు కరువై విద్యార్థులు అవస్థలు పడుతున్నారని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. గురువారం మండలంలోని రేలకాయలపల్లిలోని ఏకలవ్యమోడల్ స్కూల్‌ను గిరిజన సంఘం నాయకులు సందర్శించారు. విద్యార్థుల మెనూ, క్రీడాసామగ్రి, దుస్తులు, బెడ్లు, తరగతి గదులు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఏకలవ్య లక్ష్యం ఆటలు, చదువు. ఆటస్థలం లేక ఉద్దేశం నిరుపయోగంగా మారిందన్నారు. ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరరావుతో చర్చించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు అజ్మీరా శోభన్‌నాయక్, నాయకులు ధరావత్ వినోద్‌నాయక్, రణదేవ్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు ఆర్థిక సాయం

ఖమ్మం, ఫిబ్రవరి 20: నగరానికి చెందిన ఫొటోగ్రాఫర్ కోలా రామారావు.. అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చుల కోసం ఆయనకు ఖమ్మం టౌన్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ బాధ్యులు గురువారం రూ.43వేలు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు మరగాని వెంకట్, సభ్యులు నిరుడు తిరుపతిరావు, కమటం రఘు, కెఎస్.బాబా, రంజిత్, లాస్య అంజి పాల్గొన్నారు.

ఖాళీ ప్లాట్ల చూట్టూ డ్రైన్లు!

ఇండ్ల మధ్య డ్రైన్‌లు లేకపోవడంతో రోడ్లపై పారుతున్న మురుగు నీరు, ఇండ్లు లేని చోట నిర్మిస్తున్న డ్రైన్

ప్రజా ధనం వృధా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు
అవాక్కవుతున్న శ్రీనివాసనగర్ కాలనీవాసులు

ఖమ్మం, ఫిబ్రవరి 20: ఎక్కడైనా ఇళ్లు ఉన్న చోట వ్యర్థపు నీరు బయటకు వెళ్లడానికి మురుగు కాల్వలు నిర్మిస్తారు. కానీ.. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు మాత్రం ఇళ్లు లేని చోట ఖాళీ ప్లాట్ల చుట్టూ కాల్వలు నిర్మిస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరంలోని 17వ డివిజన్ పరిధిలో గల కాంగ్రెస్ నాయకులు తమ స్వలాభం కోసం శ్రీనివాసనగర్‌లోని సత్యసాయిబాబా నగర్ రోడ్ నెంబర్–2లోని ఖాళీ స్థలాల వద్ద సైడ్ డ్రైన్ నిర్మాణం చేస్తున్నారు. అయితే అక్కడ రోడ్డుకు ఇరువైపులా ఒక్క ఇల్లు కూడా లేకపోవడం గమనార్హం. ఆ ప్రాంతంలో ఇళ్ల మధ్య మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుంటే కాల్వలు నిర్మించకుండా.. ప్రజలకు అవసరం లేని చోట్ల సైడు కాల్వలు నిర్మించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారం ఉంది కదా.. అని ఇష్టం వచ్చినట్లు ప్రజా ధనం వృధా చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఖమ్మం: ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర దంపతులు వెళ్లారు. త్రివేణి సంగమం వద్ద గురువారం పుణ్య స్నానం ఆచరించారు.

శ్రీనివాస్‌కు ఏఎస్సైగా ఉద్యోగోన్నతి

ఎస్పీ సునీల్‌దత్‌ను కలిసి పూలమొక్కను అందజేస్తున్న ఏఎస్సై శ్రీనివాస్

పెనుబల్లి, ఫిబ్రవరి 20: వీఎం.బంజర స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌కు హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్సైగా ఉద్యోగోన్నతి లభించింది. ఈ సందర్భంగా సీపీ సునీల్‌దత్‌ను కలవగా శ్రీనివాస్‌ను అభినందించారు. వృత్తి పట్ల అంకితభావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తమకున్న అనుభవంతో స్టేషన్ విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు.

విద్యుత్ తక్షణ పునరుద్ధరణకు స్పెషల్ టీం

మాట్లాడుతున్న ఏడీఏ కిరణ్‌కుమార్

వైరాటౌన్, ఫిబ్రవరి 20: వైరా సబ్‌డివిజన్ పరిధిలోని వైరా టౌన్, వైరా రూరల్, బోనకల్ సెక్షన్‌లలో ఏర్పడే వి ద్యుత్ అంతరాయాలను సరిచేసి సత్వరం వి ద్యుత్ పునరుద్దరించేందుకు విద్యుత్‌శాఖ తాత్కాలికంగా నాలుగు నెలలకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ కోసం ఆరుగురు సిబ్బందితో ప్రత్యేక టీం ఏర్పాటు చేశారు. గురువారం నుంచి నిరంతరం పనిచేసే ఈ స్పెషల్ టీంకు విద్యుత్ సామగ్రిని వైరా సబ్ డివిజన్ ఏడీఏ కిరణ్‌కుమార్, వైరా పట్టణ ఏఈ పీ.సుందర్‌కుమార్, వైరా రూరల్ ఏఈ వెంకటసాయి అందజేశారు. రాబోయే వేసవిలో ప్రకృతి వైపరీత్యాల వల్ల గాని, ఏ ఇతర కారణాల వల్ల గాని విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తినప్పుడు ఈ స్పెషల్ టీం లోపాలను సరిచేసి తక్షణ విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తారని వైరా సబ్ డివిజన్ ఏడీఏ కిరణ్‌కుమార్ తెలిపారు.

నైపుణ్యంతో వృత్తిలో రాణించాలి

మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 20: ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు నైపుణ్యంతో వృత్తిలో రాణించాలని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం కే.రాజ్యలక్ష్మి అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో గురువారం ఉద్యోగుల శిక్షణా తరగతుల్లో ఆమె మాట్లాడారు. ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరిస్తూ ఆర్టీసీ సంస్థపై ఆదరణ పెంచాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వేరోస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

వైరాటౌన్, ఫిబ్రవరి 20: స్వేరోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య గురువారం వైరాలో జరిగిన కార్యక్రమంలో నియమించారు. జిల్లా అధ్యక్షుడు మొండితోక ఈదయ్య, సెక్రటరీ రమేష్, ఉపాధ్యక్షులు తగరం శ్రీకాంత్, మహేశ్, గోవిందరాజు, కోశాధికారి రమణ, అధికార ప్రతినిధి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు సుధాకర్, వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి, కిరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నర్సింహారావు, కృష్ణయ్య, మల్సూర్‌ను ఎన్నుకున్నారు.

భర్త కొట్టడంతో భార్య మృతి

కారేపల్లి, ఫిబ్రవరి 20: వంట విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరిగి క్షణికావేశంలో భర్త భార్యపై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందిన ఘటన కారేపల్లి మండలం జైత్రాంతండాలో గురువారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రం దోదూరికి చెందిన భార్యాభర్తలు పింకి మారావి(30), కమలేష్ మరావిలు మిర్చి కూలీ పనులకు వలస వచ్చి జైత్రాంతండా సమీపంలో గుడారాలు వేసుకొని ఉంటున్నారు. గురువారం ఉదయం వంట చేసుకునే విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. క్షణికావేశంలో భర్త కమలేష్ తన భార్య పింకిని కడుపులో తన్నడంతో అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు.

ఈతకు వెళ్లి హోంగార్డు మృతి

కూసుమంచి,(నేలకొండపల్లి), ఫిబ్రవరి 20: ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి హోంగార్డు మృతిచెందిన ఘటన నేలకొండపల్లిలో గురువారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న గంగా నరేష్ (36) డిగ్రీ కాలేజి సమీపంలోని మినీహైడెల్ ప్రాజెక్టు కాలువ వద్ద స్నానాకి దిగి ప్రమాదవశాత్తు నీటినిలో మునిగి మృతి చెందాడు. అటుగా వెళ్తున్న వారు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై సంతోశ్ ఘటనా స్థలానికెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భద్రు కుటుంబానికి పరామర్శ

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 20: తిరుమలాయపాలెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన బాదావత్ భద్రు కుటుంబాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో పాలేరు ఆత్మకమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు బోడ మంగిలాల్, కొప్పుల అశోక్ పాల్గొన్నారు. అదేవిధంగా కొక్కిరేణిలో మాజీ సర్పంచ్ చావా సుగుణమ్మ దశదిన కర్మకు పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. తొలుత సుగుణమ్మ చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.